# బలగం BALAGAM TV

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ మంగళవారం 20 జనవరి 2026 | www.balagamtv.com | పేజీలు 4


## వెండికి రికార్డు ధర

- ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో తొలిసారి కిలో రూ.3 లక్షలు దాటిన వెండి

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

వెండి ధరలు రోజురోజుకీ కొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో కిలో వెండి ధర తొలిసారి రూ.3 లక్షల మార్క్‌ను దాటింది. మార్చి డెలివరీ కాంట్రాక్ట్ ఒక్కరోజులోనే రూ.13,553 పెరిగి రూ.3,01,315కు చేరింది. అంతర్జాతీయ మార్కెట్?లో ఔన్సు వెండి ధర రికార్డు స్థాయిలో 94.35 డాలర్లకు ఎగబాకింది. మరోవైపు హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,49,480కు చేరింది.

అంతర్జాతీయంగా వెండికి పెరిగిన డిమాండ్, వెండి ఆధారిత పెట్టుబడి పథకాల్లోకి భారీగా నిధుల ప్రవాహం, భౌగోళిక ఉద్రిక్తతలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించవచ్చన్న అంచనాలు, బలహీనంగా కదులుతున్న డాలర్ వంటి అంశాలు వెండి ధరలకు ఊతమిచ్చాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ట్రంప్ విధానాలు, వివిధ దేశాలపై సుంకాల పెంపుతో ఏర్పడిన అంతర్జాతీయ అనిశ్చితి, ద్రవ్యోల్బణ భయాలు కూడా ఇన్వెస్టర్లను సురక్షిత పెట్టుబడులైన బంగారం, వెండి వైపు మళ్లిస్తున్నాయి.

మిగితా 4వ పేజీలో

## మేడారంలో
# ఆధునీకరించిన గద్దెలు ప్రారంభం



- జాతికి అంకితం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- కుటుంబ సమేతంగా సమ్మక్క--సారలమ్మలను దర్శించుకున్న సీఎం దంపతులు
- మనవడితో కలిసి నిలువెత్తు బంగారాన్ని (బెల్లం) అమ్మవార్లకు సమర్పించిన సీఎం

**బలగం టీవి, మేడారం**

ఆదివాసీల అతిపెద్ద పండుగ అయిన మేడారం సమ్మక్క - సారలమ్మ పుణ్యక్షేత్రం పునరుద్ధరణ పూర్తయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అంకితం చేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టంలో ముఖ్యమంత్రి గారు కుటుంబ సమేతంగా సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని ఆశీర్వాదం పొందారు.దాదాపు వెయ్యేళ్ల వీరగాథకు, జాతి వారసత్వ సంపదకు సంబంధించిన చరిత్రకు అద్దం పట్టేలా రూపుదిద్దుకున్న మేడారం గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని పునఃప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రివర్గ సహచరులు, ప్రజాప్రతినిధులతో కలిసి అమ్మవార్లను దర్శించుకున్నారు. అంతకుముందు గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

మేడారంలో సీఎం రేవంత్?రెడ్డి రెండో రోజు పర్యటన కొనసాగింది. మంగళవారం వేకువజామునే కుటుంబ సమేతంగా సమ్మక్క--సారలమ్మలను దర్శించుకున్న సీఎం దంపతులు తొలిమొక్కు చెల్లించుకున్నారు. తన ఎత్తు బంగారాన్ని (బెల్లం) అమ్మవార్లకు సమర్పించారు. ఇంతకుముందు ఆధునీకరించిన మేడారం గద్దెలను సీఎం ప్రారంభించారు. సమ్మక్క--సారలమ్మ సన్నిధిలో నిర్మించిన నూతన సాలహారం, ద్వారాలు, ఆర్చీలను సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజారులు, దేవాదాయ శాఖ అధికారులు ఆదివాసీ సంప్రదాయాలు, ఆచారాల ప్రకారం డోలు వాయిద్యాల నడుమ సీఎం, మంత్రులకు ఘన స్వాగతం పలికారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం అనంతరం సీఎం అమ్మవార్లను దర్శించుకుని బంగారం (బెల్లం) ప్రసాదం స్వీకరించారు.

రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఆదివారం మేడారంలో కేబినెట్ భేటీ నిర్వహించిన విషయం తెలిసిందే. అనంతరం మేడారం ఆలయ ఎగ్జిట్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు తిలకించారు. గిరిజన సంప్రదాయ నృత్యాలు, ఆటపాటలు చూసి మంత్రముగ్ధులయ్యారు. అనంతరం హరిత హోటల్‌లో రాత్రి బస చేశారు. సోమవారం ఉదయం సమ్మక్క--సారలమ్మ గద్దెల ప్రాంగణంలో నిర్మించిన పైలాన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. కుటుంబ సభ్యులతో కలిసి వనదేవతలకు చీరలు, సారెలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు బయలుదేరారు.



## యూఏఈ అధ్యక్షుడికి మోడీ ఘన స్వాగతం

### ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో ఆత్మీయ భేటీ.. ఒకే కారులో ప్రయాణం



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ మంగళవారం భారత్‌కు చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్‌లో యూఏఈ అధ్యక్షుడిని ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్న మోదీ, అక్కడి నుంచే ఇద్దరూ ఒకే కారులో కలిసి ప్రయాణించడం విశేషంగా నిలిచింది.

అనంతరం షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులను ప్రధాని మోదీ తన కొత్త అధికార నివాసానికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా భారతీయ సంప్రదాయాలను ప్రతిబింబించే బహుమతులను వారికి అందజేశారు. సుమారు రెండు గంటల పాటు సాగిన ఈ అధికారిక భేటీలో ద్వైపాక్షిక సంబంధాలు, ప్రాంతీయ భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు తదితర అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. యూఏఈ అధ్యక్షుడిని 'ఆత్మీయ మిత్రుడు'గా అభివర్ణిస్తూ ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో పోస్టు చేశారు. మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్‌నహ్యాన్ భారత్ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రధాని మోదీ ప్రత్యేక ఆహ్వానం మేరకే ఆయన ఈ స్వల్పకాలిక పర్యటనకు వచ్చినట్లు సమాచారం.యూఏఈ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత భారత్‌ను సందర్శించడం ఇది ఆయన మూడోసారి కాగా, గత పదేళ్లలో ఐదోసారి భారత్‌కు రావడం గమనార్హం.



## బీజేపీ నూతన సారథిగా నితిన్ నబీన్

- ఏకగ్రీవంగా ఎన్నిక!



**బలగం టీవి, న్యూఢిల్లీ**

భారతీయ జనతా పార్టీ (బిజెపి) జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత కొంతకాలంగా సాగుతున్న ఉత్కంఠకు తెరదించుతూ, పార్టీ అధిష్టానం ఆయన వైపే మొగ్గు చూపింది. పార్టీ బలోపేతంలో కీలక పాత్ర పోషించిన నబీన్ కు ఈ కీలక బాధ్యతలను అప్పగించారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నితిన్ నబీన్, మంగళవారం ఉదయం 11 గంటలకు పార్టీ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ వేడుక అత్యంత వైభవంగా జరగనుంది. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మోడీతో పాటు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు మరియు పార్టీ అగ్రనేతలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ పార్లమెంటరీ బోర్డు తరపున కూడా నితిన్ నబీన్‌కు మద్దతుగా నామినేషన్ అందించారు.

మిగితా 4వ పేజీలో

## దావోస్‌కు బయల్దేరిన సీఎం



పైల్ ఫోటో

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సదస్సులో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం దావోస్‌కు బయల్దేరి వెళ్లారు. ఆదివారం మేడారం పర్యటనలో పాల్గొన్న సీఎం.. సోమవారం ఉదయమే హైదరాబాద్‌కు తిరిగొచ్చారు. అనంతరం నేరుగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి దావోస్‌కు బయల్దేరి వెళ్లారు. ముఖ్యమంత్రితోపాటు మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శులు జయేశ్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పలువురు అధికారులతో కూడిన బృందం ఈ పర్యటనకు వెళ్లింది. సోమవారం నుంచి ఈనెల 23 వరకు డబ్ల్యూఈఎఫ్ సదస్సు కొనసాగనుంది. ఈనెల 24న సీఎం రేవంత్ రెడ్డి అక్కడి నుంచి అమెరికాకు బయల్దేరి వెళ్లనున్నారు. ఈనెల 31 వరకు యూఎస్‌లో ఆయన పర్యటిస్తారు. ఫిబ్రవరి రెండున సీఎం తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారని ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. కాగా డబ్ల్యూఈఎఫ్ సదస్సులో తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 గురించి సీఎం ప్రత్యేక ప్రస్తావించనున్నారు. తెలంగాణలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉందనే విషయాన్ని ఆయన ఆ సందర్భంగా మరోసారి గుర్తు చేయనున్నారు. గ్లోబల్ ఫార్మాసిటీగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతున్న విషయాన్ని, దాంతోపాటు నగరంలోని మౌలిక వసతుల గురించి పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు ఆయన వివరించనున్నారు. పరిశ్రమలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారదర్శక విధానాలను ఆయన ఏకరువు పెట్టనున్నారు. దావోస్ గత పర్యటనలో కేవలం ఒప్పందాలకే పరిమితమైన ప్రభుత్వం, ఈసారి వాటికి సంబంధించిన కార్యాచరణపై ప్రత్యేక దృష్టి సారించనుంది. దావోస్ పర్యటన తర్వాత ఎమ్ఓయూల పురోగతిపై టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిసింది. తెలంగాణను శరవేగంగా అభివృద్ధి చెందించేందుకు వీలుగా రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు భాగాలుగా విభజించిన వైనాన్ని కూడా దావోస్ సదస్సులో సీఎం విశదీకరించనున్నారు. తద్వారా మరిన్ని పెట్టుబడులను ఆకర్షిస్తామని ప్రభుత్వ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి. మరోవైపు వివిధ దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులతో ముఖ్యమంత్రి వరస భేటీలు నిర్వహించనున్నారని ఆయా వర్గాలు పేర్కొన్నాయి.

## కర్ణాటకలో డీజీపీ ర్యాంకు ఐపీఎస్ అధికారి
# రాసలీలల వీడియో కలకలం

- దర్యాప్తుకు సీఎం సిద్ధారామయ్య ఆదేశాలు





**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

కన్నడ నటి రన్యారావు తండ్రి, డీజీపీ ర్యాంకు ఐపీఎస్ అధికారి రామచంద్రరావుకు సంబంధించిన రాసలీలల వీడియో కర్ణాటకలో తీవ్ర కలకలం రేపుతోంది. పోలీసు యూనిఫామ్‌లోనే పలువురు మహిళలతో అతి సన్నిహితంగా ఉన్న దృశ్యాలు వీడియోలో కనిపిస్తు న్నాయని సమాచారం. కార్యాలయంలో పనిచేస్తున్న ఓ వ్యక్తి ఈ వీడియోను చిత్రీకరించడంతో విషయం వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. విధి నిర్వహణ సమయంలో సీనియర్ అధికారి ఇలా ప్రవర్తించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం రామచంద్రరావు డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ రైట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఆయన ఈ ఏడాది మేలో పదవీ విరమణ పొందనున్నారు.

**సీఎం ఆగ్రహం**


వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధారామయ్య అధికారులను వివరణ కోరారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి పూర్తి వివరాలు నివేదించాలని సంబంధిత శాఖను ఆదేశించారు. వీడియో చూసిన అనంతరం సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. "ఈ విషయం నాకు ఈరోజు ఉదయమే తెలిసింది. వెంటనే చట్టప్రకారం క్రమశిక్షణ చర్యలకు ఆదేశించాను. ఎంత పెద్ద స్థాయి అధికారి అయినా చట్టానికి అతీతులు కాదు," అని సీఎం స్పష్టం చేశారు. దర్యాప్తులో వీడియోలు నిజమని తేలితే కఠిన చర్యలు తప్పవని ఉన్నతాధికారులు తెలిపారు. అయితే ఇప్పటివరకు ఈ ఘటనపై ఎలాంటి అధికారిక ఫిర్యాదు నమోదు కాలేదని వర్గాలు వెల్లడించాయి.

**ఆరోపణలు ఖండించిన రామచంద్రరావు**

ఇదిలా ఉండగా, వీడియోలను ఐపీఎస్ అధికారి రామచంద్రరావు పూర్తిగా ఖండించారు. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న దృశ్యాలు అసత్యమని, తన ఫొటోలను మార్ఫింగ్ చేశారని తెలిపారు. తనను ఉద్యోగం నుంచి తొలగించాలనే ఉద్దేశంతో పైఅధికారులే ఈ వ్యవహారం చేశారని ఆరోపించారు. తనను లక్ష్యంగా చేసుకుని కొందరు కుట్రపూరితంగా ఈ వీడియోలను ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.

ఈ ఘటన నేపథ్యంలో హోంమంత్రి జీ. పరమేశ్వరను కలిసేందుకు రామచంద్రరావు ఆయన నివాసానికి వెళ్లారు. అయితే హోంమంత్రి సమయం కేటాయించకపోవడంతో సమావేశం జరగలేదు. అనంతరం నివాసం బయట మీడియాతో మాట్లాడిన రామచంద్రరావు, "నాపై తప్పుడు ప్రచారం జరుగుతోందని చెప్పేందుకే ఇక్కడికి వచ్చాను. ఈ వీడియో ఎనిమిదేళ్ల క్రితం నేను బెళగావిలో పనిచేసిన సమయంలోనిదని చెబుతున్నారు. ఇది నన్ను షాక్‌కు గురిచేసింది. మా న్యాయవాదులతో చర్చించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఈ వీడియో గురించి నాకు ఎలాంటి అవగాహన లేదు," అని అన్నారు. గతేడాది బంగారం అక్రమ రవాణా కేసులో అరెస్టైన కన్నడ నటి రన్యా రావుకు రామచంద్రరావు సవతి తండ్రి అన్న విషయం తెలిసిందే. అప్పట్లో విమానాశ్రయాల్లో భద్రతా తనిఖీలు తప్పించుకునేందుకు ఆయన పేరు ఉపయోగించుకున్నారనే ఆరోపణలు కూడా వచ్చాయి.

## హరీశ్‌రావుకు సిట్ నోటీసులు



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో బీఆర్ఎస్ పార్టీ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. మంగళవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో ఆదేశించింది. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ఇప్పటికే బాధితులు, నిందితులను పలుమార్లు సిట్ విచారించింది. తాజా నోటీసుల నేపథ్యంలో మంగళవారం ఉదయం 9 గంటలకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు పలువురు పార్టీ నేతలు తెలంగాణ భవన్‌కు చేరుకోనున్నారు. అక్కడి నుంచే హరీశ్‌రావు సిట్ విచారణకు వెళ్లనున్నట్లు సమాచారం.

## ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**బలగం టీవీ, మేడారం**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం 'సమ్మక్క-సారలమ్మ' గద్దెల ప్రాంగణాన్ని ప్రారంభించేందుకు హాజరైన, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మంత్రి సీతక్క పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మేడారంలోని హరిత హోటల్‌లో జరిగిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. మేడారం సమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంగణం ప్రారంభోత్సవంతో ఒక ఘట్టం ముగిసిందన్నారు. ఈ క్రమంలో 21వ తేదీ మొదలయ్యే మండే మెలిగే పండుగ నుంచి నిండు పండగ వరకు ఇలాగే విజయవంతం చేయాలని కోరారు. తల్లుల కీర్తిని ప్రపంచానికి చాటేలా కవరేజ్ చేసిన మీడియా సోదరులందరికీ ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగే క్యాబినెట్ సమావేశాన్ని అడవిలోకి తీసుకొచ్చి ఏర్పాట్లు చేశామని, అంతేకాక ఆదివారం రాత్రి సీఎం కుటుంబం, మంత్రుల కుటుంబాలు ఇక్కడే బస చేశాయని తెలిపారు. రెండ్రోజుల పాటు యావత్ క్యాబినెట్ మేడారంలోనే ఉండటం, క్యాబినెట్ సమావేశాన్ని ఇక్కడే ఏర్పాటు చేసి పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను ప్రకటించడం ములుగుకు గర్వకారణమన్నారు. క్యాబినెట్ సమావేశాన్ని సక్సెస్ చేసిన అధికార యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. అటెండర్ నుంచి చీఫ్ సెక్రెటరీ వరకు, హోంగార్డుల నుంచి డీజీపీ వరకు అందరూ కష్టపడి పని చేసి క్యాబినెట్ సమావేశాన్ని, సీఎం పర్యటనను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చి సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

## తెలంగాణ నేతన్నలపై కేంద్రానిది 'రాజకీయ కక్షే'..

- అర్హత లేని ప్రాంతాలకు వరాలు.. అన్ని అర్హతలున్న సిరిసిల్లకు మొండిచెయ్యా?
- తెలంగాణ నుంచి బీజేపీ ఎంపీలు, మంత్రులున్నా దక్కని మెగా క్లస్టర్
- పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే మెగా క్లస్టర్ కోసం అన్ని ఏర్పాట్లు
- కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకు పోయిందని, మళ్లీ ఆత్మహత్యల వార్తలు
- ఈ కేంద్ర బడ్జెట్ లో అయినా మెగా క్లస్టర్ ప్రకటన చేయాలి
- కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ



**బలగం టీవీ, హైదరాబాద్:**

సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం మరియు వివక్షా పూరిత వైఖరిపై బీఆరచవతీతీచస వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్? టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కి అత్యంత ఘాటుగా లేఖ రాశారు.

సిరిసిల్లలో 'మెగా పవర్ లూమ్ క్లస్టర్' ఏర్పాటు చేయాలనే డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా దీనిపై తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని కేటీఆర్ గుర్తు చేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సిరిసిల్ల శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖా మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావేశాలు మరియు అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు. సిరిసిల్ల క్లస్టర్ ఏర్పాటు కోసం గత పదేళ్లలో సుమారు పది సార్లు కేంద్ర మంత్రులను స్వయంగా కలిసి మెగా పవర్ లూం క్లస్టర్ కోసం నివేదికలు, వినతులు ఇచ్చామని కేటీఆర్ గుర్తు చేశారు. అరుణ్ జైట్లీ గారు, స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం, జూజుబా నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధృవీకరించినా, ఫైళ్లను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు, తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని ధ్వజమెత్తారు.

సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయని పేర్కొన్న కేటీఆర్, అక్కడ 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. "సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు. సిరిసిల్లకు మెగా క్లస్టర్ రాకపోవడానికి కారణం మెరిట్ లేకపోవడం కాదు, కేంద్రానికి తెలంగాణపై

మిగితా 4వ పేజీలో

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు
# సుప్రీంకోర్టు నోటీసులు..

- తదుపరి విచారణ ఫిబ్రవరి 6కు వాయిదా



**బలగం టీవి, న్యూఢిల్లీ**

తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం మరో కీలక మలుపు తిరిగింది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవడంలో స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని పేర్కొంటూ బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది.

గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ, స్పీకర్ వారికి 'క్లీన్ చిట్' ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ మహేశ్వర్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. స్పీకర్ తీరు న్యాయస్థాన ఉత్తర్వులను ఉల్లంఘించేలా ఉందని పిటిషనర్ తరపు న్యాయవాదులు వాదించారు. ఈ కేసును విచారించిన జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌ల ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది.. ఇదే అంశంపై గతంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన ప్రధాన పిటిషన్‌తో మహేశ్వర్ రెడ్డి పిటిషన్‌ను కూడా జత చేయాలని కోర్టు ఆదేశించింది. ఫిరాయింపుల అంశంపై పూర్తి స్థాయి వివరణ ఇవ్వాలని స్పీకర్‌కు నోటీసులు పంపింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది.

## బీఆర్ఎస్ జెండాల జోలికొస్తే నీ గద్దే కూలుతుంది

- సింగరేణి టెండర్లపై సీబీఐ విచారణ జరపాలి
- కమీషన్లు కొల్లగొట్టేందుకే కాంట్రాక్టు సైట్ విజిట్ పద్ధతి
- బీజేపీకి, రేవంత్‌రెడ్డికి మధ్య చీకటి ఒప్పందం
- దోపిడీ సొమ్ము వాటాల కోసమే సీఎం, మంత్రుల మధ్య పంచాయితీ
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



**బలగం టీవీ, హైదరాబాద్:**

బీఆర్ఎస్ జెండాలను కూల్చాలని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తీవ్రంగా ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో

మిగితా 4వ పేజీలో

## బొగ్గు కుంభకోణం నుంచి దృష్టి మళ్లించేందుకే హరీష్ రావుపై కక్ష సాధింపు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

రేవంత్ రెడ్డి బావమరిది సుజన్ రెడ్డికి సంబంధించిన బొగ్గు కుంభకోణం బయటపడటంతోనే, దాని నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకు హరీష్ రావు గారికి ఫోన్ ట్యాపింగ్ అంశంలో నోటీసులు ఇచ్చి 'అటెన్షన్ డైవర్షన్' రాజకీయాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రాజకీయ వేధింపులే పరమావధిగా కాంగ్రెస్ పార్టీ పాలన సాగిస్తోందని ఆయన ధ్వజమెత్తారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి పస లేదని, అది కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్య మాత్రమేనని సాక్షాత్తూ సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా తేల్చి చెప్పిందని కేటీఆర్ గుర్తు చేశారు. అత్యున్నత న్యాయస్థానమే ఆ కేసును కొట్టేసి, ఈ పొలిటికల్ డ్రామాకు తెరదించినా.. మళ్లీ ఇప్పుడు హరీష్ రావు గారికి నోటీసులు ఇవ్వడం చూస్తుంటే రేవంత్ సర్కార్ ఎంత దిగజారిందో అర్థమవుతోందని ఆయన విమర్శించారు. అసలు ఈ నోటీసుల వెనుక ఉన్న కారణం ఇప్పుడు రాష్ట్ర ప్రజలందరికీ అర్థమైపోయిందని అన్నారు.



## ఎస్సీ స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సును సద్వినియోగించుకోవాలి

- **ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించే 2025-26 సంవత్సరానికి ఐదు (5) నెలల ఫౌండేషన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సు కరపత్రాలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించే 2025-26 సంవత్సరానికి ఐదు (5) నెలల ఫౌండేషన్ కోర్సును (రాష్ట్రస్థాయి అన్ని పోటీ పరీక్షలతో పాటుగా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కొరకు బ్యాంకింగ్, ఆర్.ఆర్ బీ, ఎస్.ఎస్.సీ అన్ని ఇతర పోటీ పరీక్షలు), భోజన వసతి సౌకర్యాలతో పాటు స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు చెందిన అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగ స్త్రీ/పురుష అభ్యర్థులు ఆన్లైన్లో http://tsstudycircle.co.in లో ఈ నెల 30-01-2026 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అన్ని వర్గాల అభ్యర్థులు కనీసం ఏదైనా జనరల్ లేదా ప్రొఫెషనల్ కోర్సులలో డిగ్రీ పూర్తి చేసిన వారై ఉండాలని, వార్షిక ఆదాయం మూడు లక్షలలోపు ఉండాలని తెలిపారు. కళాశాలల్లో అడ్మిషన్ కలిగి, చదువు కొనసాగిస్తున్న వారు, ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నవారు గాని దరఖాస్తు చేసుకోవద్దని స్పష్టం చేశారు. ప్రవేశ పరీక్ష 08-02-2026 రోజున నిర్ణీత సెంటర్ నందు ఆఫ్ లైన్ ద్వారా ఉ.11.00 గం. నుండి మ.1.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన వంద మంది అభ్యర్థులకు తేది:20-02-2026 నుంచి 19-07-2026 వరకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ ఇస్తామని తెలిపారు. ఇతర వివరాలకు డైరెక్టర్ స్టడీ సర్కిల్ ఫోన్ నెంబర్ 83413 87700లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా సాగిన తాడూరు క్రికెట్ టోర్నమెంట్

- **విజేతలకు బహుమతుల ప్రదానం**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

తాడూరు గ్రామంలో నిర్వహించిన ఫ్రూ యూత్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాడూరు గ్రామ సర్పంచ్ రెడ్డి మల్ల సదానందం, ఉప సర్పంచ్ కోసిని శ్రీధర్ హాజరై, క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అతిథులుగా హాజరైన విన్నర్ 2000? రన్నర్ ఆఫ్1000? నగదు బహుమతులను అందజేశారు ఈ నగదు బహుమతిని తెలంగాణ గ్రాడ్యుయేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిలుముల జయవర్ధన్ వారి తండ్రి రాజనర్సు జ్ఞాపకార్థం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ బొల్గం భాస్కర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సురభి నవీన్ రావు, టీజీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి నగునూరి శేఖర్, డివిజన్ అధ్యక్షుడు పొన్న అఖిల్, పెద్దమ్మల మహేష్, నగునూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యం..

- **లింగంపల్లి శంకర్**



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని జిల్లా మున్సిపల్ ఎన్నికల ఇన్?చార్జ్ లింగంపల్లి శంకర్ తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నరపరాజు రామచందర్ రావు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు ఎన్నికలకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు తగిన నిధులు అందలేదని విమర్శించారు. పట్టణాల్లో జరుగుతున్న స్వల్ప అభివృద్ధి కూడా కేవలం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధుల ద్వారానే సాధ్యమవుతోందని అన్నారు. కాంగ్రెస్?కు ఓటేస్తే అభివృద్ధి ఉండదని, ఆ పార్టీ పాలనలో పట్టణాలు మరింత వెనుకబడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాలు ఆదర్శంగా మారాలంటే బీజేపీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెట్టే పార్టీలను నమ్మవద్దని, అభివృద్ధికి కట్టుబడి ఉన్న బీజేపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని లింగంపల్లి శంకర్ కోరారు.

## మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి..

- **ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
- **ఇందిరా మహిళా శక్తి పథకం కింద 392 ఎస్హెచ్జీలకు వడ్డీ రహిత రుణాల రూ.1 కోటి 46 లక్షల 19 వేల 636 చెక్కుల పంపిణీ**



**బలగం టీవీ, వేములవాడ:**

రాష్ట్రంలోని మహిళల ఆర్థిక, సామాజిక ప్రతిభను ముందుకు తీసుకెళ్తూ, ప్రతీ ప్రభుత్వ పథకం వారి భాగస్వామ్యంతో అమలుకావాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు.సోమవారం వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్లో ఇందిరా మహిళా శక్తి పథకం కింద 392 ఎస్ హెచ్ జీలకు వడ్డీ రహిత రుణాల రూ.1 కోటి 46 లక్షల 19 వేల 636 రూపాయల చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పంపిణీ చేశారు.

ఈ సందర్భంలో ప్రభుత్వ విప్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు. ఇప్పటివరకు మూడు విడతల్లో ఎస్ హెచ్ జీలకు వడ్డీ రహిత రుణాలు,నూతన రేషన్ కార్డులు మంజూరుచేయడం, కుటుంబ సభ్యుల నమోదు, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా వంటి పథకాలు పంపిణీ చేశామని తెలిపారు., వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయడానికి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి రూ.150 కోట్లు మంజూరు చేయడం, పట్టణంలో సుమారు రూ.47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు, తిప్పాపూర్ జంక్షన్ అభివృద్ధికి కోటి రూపాయల నిధులు, 28 వార్డుల సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేయడం, టూరిజం అభివృద్ధి కోసం గుడి చెరువులో బోటింగ్ సౌకర్యానికి 1.40 కోట్లు మంజూరు చేయడం, దసరా పండుగ నడక సౌకర్యం కోసం 35 లక్షలు, అంబేద్కర్, బీసీ, ఎస్టీ, క్రిస్టియన్ భవనాల నిర్మాణానికి ఒక్కో 1.30 కోట్లు, ముస్లింల షాదీ ఖానా భవనానికి 80 లక్షలు, గంగమ్మ తల్లి దేవాలయానికి బ్రిడ్జి నిర్మాణానికి 80 లక్షలు మంజూరు చేశామని అన్నారు.

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక, సామాజిక ప్రగతి ద్వారా రాష్ట్ర, దేశ అభివృద్ధిని సాధించగలమని, ప్రతి ప్రభుత్వ పథకంలో మహిళలను ప్రధాన భాగస్వామ్యులుగా చేయడం ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, స్కూల్ యూనిఫారముల తయారీ, ఉపాధి అవకాశాల సృష్టి, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు మహిళల పేర్లపై అమలుచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, ఆర్డీఓ రాధాభాయ్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, శేషాద్రి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్లలో వార్పింగ్ కార్మికుల నిరసన సమ్మె..



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

వార్పింగ్ కార్మికులు తమ వేతనాల పెంపు కోసం సీటీయూవీ వార్పింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం పాలిస్టర్ వ్యాపార యజమానుల వద్ద ఒకరోజు నిరసన సమ్మె నిర్వహించారు. యూనియన్ అధ్యక్షులు సిరిమల్లె సత్యం, కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ.. గత కొన్ని దశాబ్దాలుగా యజమానులకు వేతన పెంపు కోసం అనేక పత్రాలు సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు ఏ స్పందన కూడా లభించలేదని ఆరోపించారు. కార్మికులు పేర్కొన్నదాని ప్రకారం, అగ్రిమెంట్ ముగిసిన తరువాత రెండు సంవత్సరాలు దాటినా వేతనాలు పెంచబడలేదని అన్నారు. మార్కెట్లో నిత్యవసర వస్తువుల ధరలు గత నాలుగు సంవత్సరాల్లో 100% పెరిగాయి, కానీ కార్మికుల వేతనాల్లో ఒక్కపైసా కూడా పెరిగినట్లు లేదని, ఈ కారణంగా కుటుంబ అవసరాలకు సరిపడే వేతనాలు రాకపోవడం వల్ల కార్మికులు అప్పులు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కార్మికుల వేతన పెంపు విషయంలో శ్రమా శాఖ నిర్లక్ష్యం చూపుతోందని, యజమానులు శ్రమ దోపిడికి పాల్పడుతున్నారని అన్నారు.యాజమానులు వెంటనే వేతన సమస్యలు పరిష్కరించకపోతే, కార్మికులు సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోడం రమణ, ఎగమంటి ఎల్లారెడ్డి, ఉడుత రవి, మచ్చ వేణు, ఐరన్ ప్రవీణ్, దాసు, దోమల రమేష్, ఆడిచర్ల రాజు, సదానందం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు

- **పరీక్ష గురించి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతాం.. సీనియర్లకు పరీక్ష నుండి మినహాయింపు ఇప్పిస్తాం**
- **వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
- **టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్.**




**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రూఖీ 2026 సంవత్సర క్యాలెండర్ ను ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, ముఖ్యమంత్రి గారు ఉద్యోగులకు సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషి చేస్తున్నారని తెలిపారు. టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుమాల రమానాథ్? రెడ్డి మాట్లాడుతూ.. సీనియర్ టీచర్ లకు టెట్ రాయమనడం అసంబద్ధమని, ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి ఇంప్లీడ్ కావడం కొరకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సీనియర్ లకు టెట్ను రద్దు చేసే విధంగా ప్రభుత్వం కార్యాచరణ తీసుకోవాలని ప్రభుత్వ విప్ ని కోరడం జరిగింది. అలాగే ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలైనటువంటి పి ఆర్ సి ని వెంటనే ప్రకటించడానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి అంజయ్య మాట్లాడుతూ.. హెల్త్ కార్డుల కొరకు ప్రత్యేకంగా ఒక ట్రస్ట్ ను ఏర్పాటు చేసి ఉద్యోగులందరికీ ఉచితంగా వైద్యం అందించే ఏర్పాట్లు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని వెంటనే అన్ని ఆసుపత్రులలో ఉచితంగా వైద్యం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందిస్తూ హెల్త్ కార్డులను అమలు చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదని అధికారులు ఆ విషయంలో నిబంధనలు రూపొందిస్తున్నారని,త్వరలోనే అందిస్తామని తెలియజేశారు. ుజు కు సంబంధించి ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని అవసరమైతే కోర్టులో కూడా ఇంప్లీడ్ అవుతాం అదేవిధంగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టెట్లో సీనియర్లను మినహాయించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. టెట్కి సంబంధించి ఇప్పటికే చాలా ఆలస్యం అయిందని ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి గురించి మీ అందరికీ తెలిసిందే కాబట్టి కొద్దిగా ఆలస్యం అయినా మంచి ాక్ష్మజ ని ప్రకటిస్తామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంటే ముఖ్యమంత్రి ఉద్యోగులకు ాక్ష్మజ ని ఎప్పుడో ఇచ్చేవారని తెలిపారు. ఇంకా వివిధ జిల్లా సమస్యల పైన టిపిటిఎఫ్ బాధ్యులు వారి దృష్టికి తీసుకువచ్చిన అంశాల ను పరిష్కరిస్తామని చెప్పారు. ఏ సమస్య ఉన్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు వారి దృష్టికి తీసుకురావాలని కోరారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజా ప్రభుత్వం తరపున వెంటనే సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి అంజయ్య, సీనియర్ బాధ్యులు పంజాల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు పురం వాసుదేవరావు, మందాడి శ్రీనివాస్ రెడ్డి, నూగురి దేవేందర్ ,కెవి రజినీరాణి, జిల్లా కార్యదర్శులు మైలారం తిరుపతి, చకినాల రామచంద్రం, ఎడ్ల కృష్ణ చైతన్య రెడ్డి, బుస రాజేందర్, పలు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు బొజ్జ కృష్ణ, నరోత్తం రెడ్డి, పొన్నం శ్రీనివాస్, దూస సంతోష్, సంజీవ్, శ్రీధర్, జగిత్యాల శ్రీనివాస్, శ్రీరామోజు శ్రీనివాస్, రేగుల శ్రీనివాస్, సుల్తాన్ శ్రీనివాస్, చకినాల భాస్కర్, వేణుగోపాలరావు, భూమేష్, రాంప్రసాద్, రమేష్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘన ఏర్పాట్లు చేయాలి..



- **ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

ఈ నెల 26వ తేదీన జరగనున్న భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్?లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో గ్రౌండ్?, డయాస్?ను పూల అలంకరణతో సిద్ధం చేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రజల కోసం తగిన సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు అవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసేలా స్టాళ్లు, శకటాల ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించేందుకు అనుకూలంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమగ్ర ప్రగతి సందేశాన్ని సిద్ధం చేయాలని జిల్లా ప్రణాళిక అధికారిని ఆదేశించారు. వేడుకల సమయంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. పరేడ్ గ్రౌండ్?లో పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు.

వేడుకలకు హాజరయ్యే ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యంగా వాటర్ బాటిల్స్ సమకూర్చాలని, జాతీయ భావం పెంపొందించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతిపాదనలు పంపించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామ స్వామివారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ మహేష్.బి.గితే.

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి దత్తత దేవాలయమైన శ్రీ సీతారామ స్వామివారి దేవాలయం, మామిడిపల్లి గ్రామం, కొనరావుపేట మండలంలో మాఘ అమావాస్య జాతర సందర్భంగా జిల్లా ఎస్పీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్, ఎస్పీ కి స్వామివారి శేష వస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. జాతర సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ల నిర్వహణ, పార్కింగ్ సదుపాయాలు తదితర ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు.

# ఇందిరమ్మ కాలనీ గ్రామంలో ప్రారంభమైన వారాంతపు సంత

- **వారాంతపు సంతను ప్రారభించిన సర్పంచ్ గడ్డం రచన చోటు**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**



గ్రామస్థుల సౌకర్యర్థం గ్రామంలోనే ప్రతి ఆదివారం వారాంతపు సంత ఏర్పాటు చేయనున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కొండ శ్రీకాంత్, వార్డు సభ్యులు వడ్డేపల్లి రమ, మాందాటి శారద, కొంపల్లి శ్యామ్, బల్ల లక్ష్మీపతి, అక్కెల శ్రీనివాస్, మాటేటి రాజు, మామిడల రమేష్, గాలి వీరేశం, అక్కెల్ శ్రీనివాస్, దిడి శ్రీనివాస్, పిసక గురునాథ్, బొగ రంగయ్య, రాచర్ల వేణు, సాదుల భాస్కర్, మదాసు సత్యనారాయణ, గోవిందు నాగయ్య, మెరుగు శేఖర్, గౌడ గణేష్, బైరీ వేణు, సామల ప్రశాంత్, ఎన్నం నరేష్, తాటిపాముల ప్రవీణ్, గంగిశెట్టి నవీన్, గోరింటాల మహేష్, ఎన్నం మధు తో పాటు గ్రామస్తులు, మహిళలు రైతులు పాల్గొన్నారు.



## ప్లాట్లను కబ్జా చేసారని ఆర్డీఓకు ఫిర్యాదు.

**బలగం టీవీ, ఇల్లంతకుంట:**

ఇల్లంతకుంట మండలంలోని అనంతగిరి గ్రామ నిర్వాసితులకు అంకుసాపూర్ లో క్ష్మడక్ష్మ కాలనీ లో కేటాయించిన ప్లాట్లను పక్కన ఉన్న రైతులు కబ్జా చేసారని అనంతగిరి గ్రామస్తులు సోమవారం ప్రజావాణి కార్యక్రమం లో ఆర్డిఓ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమకు ప్రభుత్వం అంకుసాపూర్ లో కేటాయించిన ప్లాట్ల పక్క నున్న రైతులు దున్నుకొని పంట పొలాలు వేయడం జరిగిందని తెలిపారు. వెంటనే స్పందించిన ఆర్డీఓ తహసీల్దార్ ను పిలిచి విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకపాక శ్రీనివాస్, సిరిసిల్ల తిరుపతి, షరీఫ్, మీసం శ్రీను, పెరుక మధు, ఒగ్గు బాలింగం తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేయాలి..



- **బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**
- **బీజేపీలో చేరిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు**

**బలగం టీవీ, గంగాధర:**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురనగర్ గ్రామంలో స్థానిక వి.ఎస్ గార్డెన్ లో గంగాధర బీజేపీ మండల శాఖ అధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షులు పంజాల ప్రశాంత్ అధ్యక్షతన బూత్ నిర్మాణ్ అభియాన్– మండల కార్యశాల సమావేశం నిర్వహించారు. కొత్తగా గెలిచిన సర్పంచులు, ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లకు సన్మాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరైన బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. బూత్ స్థాయే బీజేపీకి బలమైన పునాది, ప్రతి నాయకుడు ముందుగా తమ తమ బూత్?లను పటిష్టం చేయాలి. పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలి, బలమైన బూత్?లు బలమైన పార్టీని నిర్మిస్తాయి. కాబట్టి ప్రతి బూత్ కమిటీ సమగ్ర ఓటరు డేటా, నిరంతర ప్రచారం మరియు పోలింగ్ రోజుకు పూర్తి స్థాయి సంసిద్ధతను కలిగి ఉండాలి.

**సమన్వయం అత్యంత కీలకం..**

కార్యకలాపాలు మరియు జిల్లా వ్యూహాన్ని సమర్థవంతంగా అనుసంధానించాలి. శక్తి కేంద్రాల ఇన్?చార్జీలు చురుకైన పర్యవేక్షణ మరియు మద్దతు ద్వారా బూత్?లను బలోపేతం చేయాలి. ప్రతి స్థాయిలో సంస్థాగత ప్రణాళికలను క్రమశిక్షణతో అమలు చేయడం ఎన్నికల విజయాన్ని మరియు రాజకీయ బలాన్ని నిర్ణయిస్తుంది. కార్యకర్తల అంకితభావమే పార్టీ విజయాలకు మూలాధారం, ప్రతి వార్డు -- ప్రతి బూత్?లో బలమైన నిర్మాణం అవసరం. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలవుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి.స్థానిక సమస్యలపై దృష్టి సారించి ప్రజల పక్షాన నిరంతరం పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వైద రామానుజం, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్, బీసీ మోర్చా మాజీ మండల అధ్యక్షులు కోలా అశోక్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి, సర్పంచులు దూలం కళ్యాణ్,మాల్యాల వినయ్ సాగర్, ఏటేపు కనకయ్య, గుండెల్లి మల్లేశం పద్మ, గంకిడి సంధ్య చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ రాయమల్లు, తుమ్ నారాయణ, ఉప సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు గుండారం మధు, శ్రీపతి చంద్రశేఖర్, సదాల భాస్కర, నరసింహారెడ్డి, మంచాల రాములు, శ్రీపతి రాజేంద్రప్రసాద్, రేండ్ల శ్రీనివాస్, వడ్నాల రాజు, బొమ్మ కంటి రాజిరెడ్డి, కార్యక్రమ కన్వీనర్ తాళ్ల రాజశేఖర్, గాలిపెల్లి శ్రీనివాస్, ఆకుల మనోహర్, దాసరి ఆంజనేయులు, దయ్యాల ప్రణయ్, పెరుక మహేష్, తుమ్ కరుణాకర్, వివిధ గ్రామాల ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు బిజెపి సీనియర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్ కు ఘన సన్మానం.

**బలగం టీవీ, ఇల్లంతకుంట:**

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేష్, ఉప సర్పంచ్ కదం జయంత్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు యువజన నాయకులు బొల్లం శ్రీకాంత్ ఆధ్వర్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్ లతో పాటు ఇరువురు వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. యువకులు తమపై అభిమానం చూపినందుకు ధన్యవాదములు తెలియజేసి మున్నూరు కాపు సంఘం అభివృద్ధి కోసం తమ వంతు అందుబాటులో ఉండి తొడ్పాటు నందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## సితార ప్రైవేట్ హాస్పటల్ ఉచిత వైద్య శిబిరం

- **సర్పంచ్ కట్ట గోవర్ధన్ గౌడ్**

**బలగం టీవీ, బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మానువాడ గ్రామంలో సర్పంచ్ కట్ట గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో సితార ప్రైవేట్ హాస్పటల్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం రోజున నిర్వహించారు. చెవి, ముక్కు, గొంతు మరియు అన్ని రకాల జనరల్ సంబంధిత టెస్టులు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జనగాం జితేందర్, వార్డు సభ్యులు ఈరవేణి రమేష్, గంగాధర రాజలింగం, జనగాం లక్ష్మన్, శ్రీధర్, పర్శరాము, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఐటీబీపీ కానిస్టేబుల్ గా ఎన్నికైన సందర్భంగా శివకు ఘన సన్మానం.

**బలగం టీవీ, బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన శివ ఐటిబిపి కానిస్టేబుల్ గా ఎన్నికైన సందర్భంగా బోయినిపల్లి సర్పంచ్ నల్ల మోహన్ తో పాటు ఏఎమ్ చైర్మన్, తదితరులు ఘనంగా సన్మానించారు.





# నాగోబా జాతర ప్రారంభం

**బలగం టీవీ, హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన ఆలయం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ నాగోబా జాతర ప్రారంభమైంది. ఆదివాసీ తెగకు చెందిన మెస్రం వంశీయుల ఆరాధ్యదైవం.. అమావాస్య రోజు అర్ధరాత్రి మహా జలాభిషేకంతో జాతర ప్రారంభమైంది. నాగోబాకు మహాజలాభిశేకంతో సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. వారి ఆచార సంప్రదాయ వాయిద్యాలైన కాలికోమ్, తుడుమ్, సన్నాయిలను వాయిస్తూ.. కాగడాలను వెలిగిస్తూ.. ఆలయంలోకి ప్రవేశించారు. నాగోబాకు మహాపూజ హారతినిచ్చారు. ఖటోడ (హన్మంతు), కోసేరావ్‌తోపాటు మెస్రం వంశీయులు ఈ పూజను నిర్వహించారు. పూజ అనంతరం నాగోబాను దర్శించుకున్నారు. పూజ రోజున మెస్రం వంశీయులు కఠిన ఉపవాస దీక్ష చేపట్టారు. రాత్రి సుమారు మూడు గంటలకు మెస్రం కోడళ్లను నాగోబా సన్నిధిలో భేటింగ్ నిర్వహించారు. నాగోబా జాతరకు కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ ఇన్‌చార్జి పీఓ యువరాజ్ మర్మాట్, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్‌సింగ్, ఆదిలాబాద్ ఏఎస్పీ మౌనిక, ఎంపీ గోడం నగేష్, ఖానాపూర్, బోథ్ ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, అనిల్ జాదవ్, ఆలయ కమిటీ చైర్మెన్ మెస్రం ఆనంద్‌రావ్, పీఠాధిపతి వెంకట్‌రావ్, సర్పంచ్ మెస్రం తుకారాం హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు వారి ఆచార సంప్రదాయ ప్రకారం తెల్లటి తల పాగాను ధరింపజేశారు.

గోవాడ్‌లో బస చేసిన మెస్రం ఆడపడుచులు సోమవారం కొత్త కుండల్లో జొన్న గటకతో ప్రసాదాన్ని చేశారు. వంటకాలకు ముందు కొత్త కుండల వద్ద నవధాన్యాలను సమర్పించారు. జొన్న గటకతో వండిన లడ్డూల రూపంలో తయారు చేసి 22 కీతాల వారీగా పంచుకున్నారు. ఈ వంటకంతోనే పవిత్ర ఉపవాస దీక్షను విరమించారు. నాగోబా జాతరకు వచ్చిన సందర్శకులకు ఎలాంటి అసౌకర్యమూ కలుగకుండా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ జాతరకు రాష్ట్ర ప్రజలేగాక మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి ప్రజలు తరలివస్తారు.

## జెన్‌కోలో ఉద్యోగుల బదిలీల మార్గదర్శకాలు విడుదల

- **ఉత్తర్వులు జారీ చేసిన ఇంధన శాఖ**

**బలగం టీవీ, హైదరాబాద్**

తెలంగాణ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజెన్‌కో)లో 2025-2026 సంవత్సరానికి రాష్ట్ర, జోనల్ క్యాడర్ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు తెలంగాణ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వ్యక్తిగత, వైద్య, జీవిత భాగస్వామి కారణాల వల్ల బదిలీల కోసం వచ్చిన పలు విజ్ఞప్తుల మేరకు నిర్ణయం తీసుకున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. వ్యక్తిగత నైపుణ్యం పెంపు, సాంకేతికత వినియోగం తదితర కారణాల రీత్యా జెన్‌కోను మరింత బలోపేతం చేసేందుకు బదిలీలు ఉపయోగ పడతాయని సంస్థ తెలిపింది. 2026 జనవరి 31 వరకు బదిలీలకు అనుమతిస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మార్చి 15 నుంచి 31 వరకు ఉద్యోగుల బదిలీలను పరిశీలించి ఏప్రిల్ 30 లోపు ఉత్తర్వులు జారీ చేస్తారు. ప్రస్తుతం తీసుకున్న నిర్ణయం మేరకు జ నవరి 31 వరకు చేసే బదిలీలను 2026-2027 సంవత్సరానికి సాధారణ బదిలీలుగా పరిగణిస్తారని తెలిపారు. ఒకే చోట మూడేండ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారికి మాత్రమే బదిలీ కోసం దరఖాస్తు చేసుకునేందుకు గతంలో ఉండే వెసులు బాటును సడలించి రెండేండ్లకు కుదించారు. అయితే ఈ నిబంధన కొన్ని ముఖ్యమైన విభాగాలకు వర్తించదు. ఇంజినీరింగ్ విభాగాంలో ఏఈ నుంచి డీఈ వరకు, అకౌంట్స్ విభాగంలో ఎస్ఏవో నుంచి ఏఏవో వరకు పదేండ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారు మాత్రమే విద్యుత్ సౌధలో బదిలీకి అర్హులుగా పేర్కొన్నారు. జనరేటింగ్ స్టేషన్ల నుంచి కార్పొరేట్ కార్యాలయానికి బదిలీ కోసం 2025 మార్చి 31 నాటికి 15 సంవత్సరాలు సర్వీసు కలిగిన ఉద్యోగులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. నిబంధన ప్రకారం నిర్దేశించిన బదిలీల్లో వ్యక్తిగత వైద్యావసరాలు, భార్యభర్తలు, ఆధారపడ్డ పిల్లలను పరిగణంలోకి తీసుకుని 25 శాతం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో పనిచేస్తున్న జీవిత భాగస్వాములకు మరో 25 శాతం, మిగతా 50 శాతం వ్యక్తిగత కారణాలను పరిగణంలోకి తసుకుని బదిలీలకు అవకాశం కల్పించినట్టు పేర్కొన్నారు.

## తెలంగాణ నేతన్నలపై కేంద్రానిది 'రాజకీయ కక్షే'..●

**బలగం టీవీ, హైదరాబాద్**

ఉన్న కక్షే అని విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు మరియు రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్?లో పెట్టడం సిగ్గుచేటని ఎండగట్టారు. ఒకవైపు 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, దేశంలోనే అత్యంత సామర్థ్యం కలిగిన సిరిసిల్ల వంటి వస్త్ర పరిశ్రమ కేంద్రానికి మద్దతు ఇవ్వకపోవడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ద్వంద నీతికి, చిత్తశుద్ధి లేమికి అద్దం పడుతున్నారు. బీజేపీ ప్రభుత్వం కేవలం నినాదాలకే పరిమితం అయిందన్నారు. కేంద్రం చేస్తున్న ఈ జాప్యం వల్ల సిరిసిల్ల నేతన్నలు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని, మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆరచవతీతీచస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్?ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల పొట్ట కొట్టడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.సమాఖ్య ప్రజాస్వామ్యంలో అభివృద్ధి అనేది రాజకీయ ప్రయోజనాల అధారంగానో లేక తాము అధికారంలో ఉన్న ఎంపిక చేసిన రాష్ట్రాలకే పరిమితం కాకూడదన్నారు. కేవలం తాము రాష్ట్రంలో అధికారంలో లేమనే కారణంతో తెలంగాణను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నారనే భావన ప్రజల్లో బలంగా ఉందన్నారు. తెలంగాణ నుండి 8 మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా, కేంద్ర మంత్రివర్గంలో చోటు ఉన్నా.. సిరిసిల్ల నేతన్నల గోడును వినిపించడంలో వారు విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. బీజేపీ నాయకులు కేవలం ఓట్ల కోసమే తెలంగాణను వాడుకుంటున్నారు తప్ప, నిధుల సాధనలో చేతులెత్తేశారని విమర్శించారు. వచ్చే కేంద్ర బడ్జెట్‌లోనైనా సిరిసిల్ల 'మెగా పవర్ లూమ్ క్లస్టర్'ను అధికారికంగా ప్రకటించి, ఈ పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా, సహకార సమాఖ్య స్ఫూర్తితో తెలంగాణ నేతన్నల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మీరు సానుకూల నిర్ణయం తీసుకోవాలని కేంద్ర మంత్రికి తాను పంపిన లేఖలో పేర్కొన్నారు. కేంద్రం జాప్యం పెరిగే కొద్దీ నేతన్నలలో ఆవేదన ఆగ్రహంగా మారుతుందని, తక్షణమే కేంద్ర మంత్రి వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలపాలని కేటీఆర్ తన లేఖలో కోరారు.

# నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్ ప్రారంభం

- **పేదలకు అత్యాధునిక వైద్యం ప్రభుత్వ లక్ష్యం**
- **మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**బలగం టీవీ, హైదరాబాద్**



నిమ్స్‌లో ఏర్పాటు చేసిన అత్యాధునిక స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఆ లక్ష్యంలో భాగంగానే నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ప్రారంభించామని తెలిపారు.

ప్రముఖ అమెరికన్ బయోటెక్నాలజీ సంస్థ తులసి థెరప్యుటిక్స్ సహకారంతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేసినట్టు మంత్రి వెల్లడించారు. సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తూ.. ఒక పెద్ద వృక్షానికి విత్తనం ఎంత ముఖ్యమో, మన శరీరానికి స్టెమ్ సెల్స్ అంతే కీలకమన్నారు. విత్తనం నుంచి మహా వృక్షం తయారయ్యే విధంగా, స్టెమ్ సెల్స్ నుంచి కొత్త కణాలు, అవయవాలను సృష్టించవచ్చని చెప్పారు.శరీరంలో ఏ భాగం దెబ్బతిన్నా లేదా వ్యాధి బారిన పడినా, ఆ కణజాలాన్ని మరమ్మతు చేసే అద్భుతమైన శక్తి స్టెమ్ సెల్స్?కు ఉందని తెలిపారు. మందులతో నయం కాని మొండి వ్యాధులను కూడా ఈ చికిత్స ద్వారా నయం చేయవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా క్యాన్సర్, రక్త సంబంధిత వ్యాధులు, తలసేమియా వంటి రోగాలతో బాధపడేవారికి స్టెమ్ సెల్ థెరపీ సంజీవని లాంటిదని అన్నారు.

ప్రస్తుతం ఈ చికిత్స కొన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో మాత్రమే, అది కూడా లక్షల రూపాయల ఖర్చుతో అందుబాటులో ఉందని మంత్రి గుర్తుచేశారు. సామాన్య ప్రజలకు కూడా తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్యం అందించాలన్న ఉద్దేశంతో నిమ్స్‌లో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం ఈ స్టెమ్ సెల్ ల్యాబ్‌లో లోతైన పరిశోధనలు జరుగుతాయని, తులసి థెరప్యుటిక్స్ శాస్త్రవేత్తలు, నిమ్స్ వైద్యులు కలిసి పరిశోధనలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ పరిశోధనల ఫలితంగా భవిష్యత్తులో నిమ్స్‌లోనే పేద రోగులకు అతి తక్కువ ఖర్చుతో స్టెమ్ సెల్ థెరపీ అందించగలమన్న ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ ల్యాబ్ పరిశోధనల ఫలితాలు ప్రజలకు అందుతాయని మంత్రి తెలిపారు.

# బీజేపీ నూతన సారథిగా నితిన్ నబీన్

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం 37 నామినేషన్లు చెల్లుబాటు అయినట్లు రిటర్నింగ్ అధికారి లక్ష్మణ్ ప్రకటించారు. ఉపసంహరణకు గడువు ఉన్నందున నితిన్ ఎన్నికను మంగళవారం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. అనంతరం నితిన్ నబీన్ బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణం చేయనున్నారు.

**37 సెట్ల నామినేషన్లు అన్నీ ఆయనకే**

బీజేపీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం (జనవరి 19) మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల మధ్య నామినేషన్ల స్వీకరణ జరిగింది. ఈ సమయంలో మొత్తం 37 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు కాగా అన్నీ నితిన్ నబిన్?కు మద్దతు ఇచ్చారు.

బీజేపీ రాజ్యాంగం ప్రకారం జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలంటే ముందుగా రాష్ట్రాల ఎన్నికలు పూర్తి కావాలి. దేశంలోని మొత్తం 36 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో కనీసం 50 శాతం చోట్ల రాష్ట్ర అధ్యక్షుల ఎన్నిక జరగాలి. ఇప్పటికే 30 రాష్ట్రాల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల ఎన్నిక పూర్తయింది. ఇది అవసరమైన కోరం కంటే చాలా ఎక్కువ. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాతే జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇచ్చారు. సోమవారం నామినేషన్ల ప్రక్రియను విజయవంతంగా ముగించారు.

# బీఆర్ఎస్ జెండాల జోలికొస్తే నీ గద్దే కూలుతుంది

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ "బిడ్డా రేవంత్..బీఆర్ఎస్ జెండా, గద్దెల జోలికొస్తే నీ గద్దె కూలడం ఖాయం.. జాగ్రత్త" అంటూ హెచ్చరించారు. బీఆరచవతీతీచస్ గద్దెలను కూల్చే ప్రయత్నం చేస్తే దుమ్ము దుమ్ముగా అయిపోతారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ బీఆరచవతీతీచస్ అని పేర్కొన్న హరీశ్‌రావు.. సీఎం హౌలా మాటలు మానేసి ముందుగా ఆరు గ్యారంటీలను అమలు చేయాలని హితవు పలికారు. కేబినెట్ సమావేశాల్లో రైతుబంధు, ఎరువులు, ఫీజు రీయింబర్స్?మెంట్ అంశాలపై చర్చ జరగలేదని విమర్శించారు. 20 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో రేవంత్?రెడ్డి ఆటలాడుకుంటున్నారని మండిపడ్డారు.రాజీవ్ గాంధీ అప్పటి సీఎం అంజయ్యను అవమానించారని, ఆ అవమానంతోనే టీడీపీ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్‌ను భూస్థాపితం చేయాలనే లక్ష్యంతోనే టీడీపీ ఏర్పడిందని, గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎన్టీఆర్ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోరాడారని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ గురించి మాట్లాడే అర్హత రేవంత్‌రెడ్డికి లేదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి టీడీపీ గురించి మాట్లాడు తున్నారంటే బీజేపీతో అక్రమ సంబంధం ఉన్నట్టేనా అని ప్రశ్నించారు.

సీఎం రేవంత్‌రెడ్డిని 'ఔట్‌సోర్సింగ్ సీఎం'గా అభివర్ణించిన హరీశ్‌రావు.. అసలైన కాంగ్రెస్ నాయకులు, ఔట్‌సోర్సింగ్ సీఎంల మధ్య పంచాయతీ నడుస్తోందని విమర్శించారు. ఒకరు వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి, మరొకరు చంద్రబాబుకు వీరవిధేయులమంటున్నారని, ఇద్దరూ తెలంగాణకు బద్ధ వ్యతిరేకులేనని వ్యాఖ్యానించారు. సింగరేణి నైని బొగ్గు గని టెండర్ల వ్యవహారంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ.. పూర్తి వివరాలు బయటపెట్టకపోతే వాటాల మధ్య సయోధ్య కుదిరినట్టేనని హరీశ్‌రావు అన్నారు. ఇప్పటికైనా నైని స్కాం వెనుక ఎవరు ఉన్నారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే పూర్తి వివరాలతో హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు.

గతంలో దండుపాళ్యం ముఠాపై పెద్ద ఎత్తున హడావుడి చేశారని, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి మధ్య వాటాల పంచాయతీ బయటపడిందని ఆరోపించారు. వాటాల కోసం జర్నలిస్టులు, ఐఏఎస్ అధికారులను బలి చేస్తున్నారని మండిపడ్డారు. మేడారం టెండర్లు, హోలోగ్రామ్, సినిమా రేట్ల విషయంలో మంత్రుల మధ్య విభేదాలు బయటపడ్డాయని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు అటకెక్కి వాటాల పంచాయితీ ముందుకొస్తోందని విమర్శించారు. టెండర్ల వ్యవహారంలో 2024లో సైట్ విజిట్ విధానాన్ని తీసుకొచ్చిందే రేవంత్‌రెడ్డి ప్రభుత్వమని హరీశ్‌రావు అన్నారు. సింగరేణిలో గతంలో సైట్ విజిట్ విధానం లేదని, బీఆరచవతీతీచస్ హయాంలో టెండర్లు మైనస్ రేట్లకు వెళ్లేవని తెలిపారు. ప్రస్తుతం ప్లస్ రేట్లకు టెండర్లు వెళ్తున్నాయని, అనుకూలంగా ఉన్నవారికే పనులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. కోట్ల రూపాయల కమీషన్లు కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. ఈ వ్యవహారంపై వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించాలని, కోల్ ఇండియా మంత్రి కిషన్‌రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. తన వద్ద ఉన్న పూర్తి సమాచారాన్ని అందిస్తానని తెలిపారు. సింగరేణికి ఇప్పటివరకు పూర్తిస్థాయి సీఎండీ నియామకం జరగలేదని, వెంటనే నియమించాలని కోరారు. కాంగ్రెస్ నాయకుల అరాచకాలపై పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారులను బెదిరించి కమీషన్లు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలపై ఫిర్యాదులు ఉన్నా అరెస్టులు ఎందుకు లేవని ప్రశ్నించారు. జర్నలిస్టులు, బీఆరచవతీతీచస్ నేతలను వేధించడానికి సిట్‌లు ఏర్పాటు చేస్తున్నారని, కానీ కాంగ్రెస్ నేతలపై ఎందుకు లేవని నిలదీశారు.సీఎం రేవంత్‌రెడ్డికి తెలియకుండా సిట్‌లు ఎలా ఏర్పడతాయని ప్రశ్నించిన హరీశ్‌రావు.. రాష్ట్ర పరిపాలనపై సీఎం పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.

# వెండికి రికార్డు ధర

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేకించి వెండికి ఆభరణాల రంగాన్ని మించి పారిశ్రామిక గిరాకీ అధికంగా ఉంది. సెమీకండక్టర్?, సౌర విద్యుత్తు, ఎలక్ట్రిక్? వాహన రంగాల నుంచి డిమాండ్? పెరుగుతోంది. ధరలు పెరుగుతుండటంతో వెండి ఈటీఎఫ్?లలో పెట్టుబడులు భారీగా పెరుగుతున్నాయి. ఇవన్నీ కలసి వెండి ధరలను మరింత ఎత్తుకు నెట్టుతున్నాయి.